విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 04, ఏప్రిల్ 2025

// సంక్షిప్త సమాచారం //

కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జొన్నలు, హైబ్రిడ్ రకము ప్రభుత్వ కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తెలిపారు. ప్రస్తుతం జొన్నలు కనీస మద్దత్తు ధర క్వింటాలుకి రూ.3,371 రైతులందరు జొన్నలను పౌర సరఫరాల సంస్థ ద్వార ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు విక్రయించాలన్నారు. ఏప్రిల్ 1న రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఇచ్చిన సర్క్యులర్ ఆదేశాల ప్రకారం నంద్యాల జిల్లాలో పండించిన జొన్నలు హైబ్రిడ్ రకము అయిన, జొన్నలను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, రైతులందరు తమ సమీప రైతు సేవా కేంద్రాల నందు ఈ-క్రాప్, ఈకెవైసితో పాటు తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తెలిపారు.

రేపు ఉయ్యాలవాడలో సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: రేపు ఉయ్యాలవాడలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావే శం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన అన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-అవుకు: అవుకు పట్టణంలోని రైతు భరోసా కేంద్రం-2 వద్ద శనివారం శాంతిరాం మెడికల్ కాలేజీ అండ్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరము ఉదయము 10 నుండి సాయంకాలం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్కు ఎంపికైన వారికి శనివారం హాస్పిటల్ బస్సు నందు హాస్పిటలకు తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కంటి ఆపరేషన్ కొరకు వచ్చువారు తమ ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ఫోన్ నెంబరు ఆధార్ కార్డు రెండు జతల బట్టలు ఒక దుప్పటి తమ వెంట తెచ్చుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సచిత, డాక్టర్ సురాజ్, డాక్టర్ స్నేహ, డాక్టర్ ప్రసాద్ లు పాల్గొననున్నారని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

నంద్యాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నందు 10న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి పి.సోమ శివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, జెకెసి కోఆర్డినేటర్ పార్వతి, ప్లేస్మెంట్ అధికారి కె.సుబ్బన్న పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు 14 ప్రైవేటు కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకట్రాముడు, కాశీం వలి ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులతో భోజనం నాణ్యత ఎలా ఉన్నాయో అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల షాంపిల్‌లను సేకరించి ల్యాబోరిటరికి పంపినట్లు అధికారులు తెలిపారు. సీఎస్ఆర్ఎంవో సిహెచ్ శిరీష, నర్సింగ్ సూపరింటెంట్ ఈశ్వరమ్మ, డైట్ కాంట్రాక్టర్ కుసుంమ్మర్ అబ్దుల్ రెహ్మాన్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన ఈఎండిపి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరి అభినందించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న పోటీలలో ప్రథమ స్థానం సాధించిన పాఠశాలకు చెందిన విద్యార్థినిలు దీపిక, కీర్తి, మేఘనలను, ప్రథమ స్థానం సాధించేలా శిక్షణ ఇచ్చిన పీటీఐ ఉపాధ్యాయురాలు విజయ కుమారి గైడ్‌గా సహకరించిన విజయలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమలత, శశికళ, భారతి, సుబ్బ లక్ష్మి, మంజుల, రాధిక, లత, దాక్షాయిని తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి

విశాలాంధ్ర- చాగలమర్రి : ప్రతి రైతు ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలంటే విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పని సరిగా పొందాలని జిల్లా వ్యవసాయాధికారి మురళికృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని 3వ రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన సహాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఆళ్ళగడ్డ ఏడీ రామ్మోహన్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ విభాగం డిపిఎం నరేంద్రా రెడ్డిలు పాల్గొన్నారు. రైతు విశిష్ట సంఖ్య ప్రాధాన్యత తెలుసుకొని తప్పక నమోదు చేసుకోవాలని, రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు.

అహోబిలంలో భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో గురువారం శ్రీరంగారావు గోష్ఠి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగవతులు రంగారావు మూడో వర్ధంతిని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని అహోబిలం దేవస్థానం అర్చకులు కిడాంబి కుమార్ స్వామి ప్రారంభించారు. అహోబిలం, ఆళ్లగడ్డలో నృసింహ భక్తులకు 400 మందికి పైగా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఆళ్లగడ్డలో రెండు అనాథ ఆశ్రమాలలో, స్ఫూర్తి మదర్ హోం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారావు గోష్ఠి సభ్యులు, ఎలక్ట్రికల్ డిఈ ఈ రవికాంత్ చౌదరి, ఫోటోగ్రాఫర్ ఉప్పల ప్రసాదు, వెంకటేశ్వర్లు, మల్లె వీరచంద్ర, శేషు నాయక్, అంజి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఉన్న టీ కొట్టు ప్రక్కలో అనాధ వృద్ధుడు మృతి చెందాడు. 65 ఏళ్ల ఈ వృద్ధుడు గత కొద్ది కాలంగా బస్టాండ్ సమీపంలో బిక్షాటన చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. గురువారం ఒక్కసారిగా అస్వస్థకు గురై బస్టాండ్ టీ కొట్టు ప్రక్కలు స్పృహ తప్పి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎవరైనా వృద్ధుని గుర్తించి సంబంధించిన వారు ఉంటే పోలీసులను ఆశ్రయిస్తే బాడీని అప్పగిస్తామని ఆయన తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగనికి వ్యతిరేకం

విశాలాంధ్ర - నందికొట్కూరు: వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని సీపీఐ(ఎమ్మెల్) లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ముస్లింలను లక్ష్యంగా చేసుకోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఏకపక్షంగా తీసుకువచ్చిందని ఈ బిల్లు ద్వారా ప్రభుత్వమే వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులను ఆక్రమించుకోవాలని చూస్తుందన్నారు. సీపీఐ(ఎమ్మెల్) వక్ఫ్ సవరణ బిల్లును గట్టిగా వ్యతిరేకిస్తుందన్నారు.

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : నల్లమల అటవీ ప్రాంతంలో వేసవి కాలం సందర్భంగా వన్యపాణుల దాహార్తి తీర్చేందుకు చర్యలు చేపట్టినట్లు డి.వనిపెంట సెక్షన్ పారెస్టర్ రామకృష్ణ తెలిపారు. గురువారం నంద్యాల టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్‌మీనా, రుద్రవరం సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసుల రెడ్డి, రేంజర్ శ్రీవతి నాయుడు ఆదేశాల మేరకు అటవీ అధికారులు అటవీ ప్రాంతంలోని సాసర్‌పీట్ లను నీటితో నింపారు. ఈ సందర్భంగా పారెస్టర్ మాట్లాడుతూ

వనిపెంట సెక్షన్ పరధిలోని వనిపెంట, పెద్దవంగలి, ముత్యాలపాడు తాండా బీట్లలోని సాసర్‌పీట్‌లను నీటితో నింపామన్నారు. వన్యప్రాణులు అడవుల నుండి జనవాసాల లోనికి రాకుండా ఉండడం, వేసవిలో నీటి ఎద్దడి వలన వాటి దాహార్తిని తీర్చేందుకు ఈ నీరు వన్యప్రాణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు నాగేష్, సుభాష్, మదన్‌గోపాల్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

సమగ్ర యువజన విధానం కోసం పోరాటాలు

విశాలాంధ్ర-డోన్ : సమగ్ర యువజన విధానం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, ఉద్యోగాలు ఉపాధి కల్పనలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర యువజన విధానం అమలు కాక పోవడంతో రోజురోజుకు దేశంలో నిరుద్యోగ పెరుగు తుందని దీని నిర్మూలన కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డోన్ మండల సీపీఐ కార్యదర్శి బి.నారాయణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు లలితమ్మ ఏఐవైఎఫ్ డోన్ మండల

కార్యదర్శి జి.పృథ్వీ కుమార్ అధ్యక్షుడు జి.హరికృష్ణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, దివాకర్ ఏఐటీయూసీ డోన్ నియోజక వర్గ కార్యదర్శి అబ్బాస్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి, నాయకులు రాఘవేంద్ర,విజయ్, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్ పాల్గొన్నారు.

కామ్రేడ్ సుగుణమ్మ ఆశయాలను సాధిస్తాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కన్వీనర్ వి.సుశీలమ్మ, ఏఐటియుసి నాయకులు బాల వెంకటేశ్వర్లు పుల్లయ్య అమీర్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ సుగుణమ్మ అంగనవాడి వర్కర్ల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని కొనియాడారు. జిల్లా విభజన అనంతరం జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అంగనవాడి వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుగుణమ్మ మహిళల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వ పోలీస్ అధికారులతో మమేకమై మహిళలకు అండగా నిలిచే నాయకురాలు కామ్రేడ్స్ సుగుణమ్మ

అని, ఆమె ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మరణించడం జరిగిందని, ఆమె ఆశయాలు కొనసాగించేందుకు నేటితరం మహిళలు యువత ముందుకు కదలాలని వారు పిలుపునిచ్చారు.

భారత క్రీడా కేంద్రానికి ఎంపికైన నంద్యాల టైక్వాండో క్రీడాకారులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: భారత క్రీడల శాఖ ఆధ్వర్యంలో కర్నూల్ టైక్వాండో కేంద్రానికి ఫిబ్రవరిలో జరిగిన ఎంపిక పోటీలలో నంద్యాలకు చెందిన పవన్ తేజ, జంషీద్ హుస్సేన్ తైక్వాండో క్రీడాకారులు ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వ క్రీడా హాస్టల్లో సాధారణ చదువు కొనసాగేలా చూస్తూ, తైక్వాండోలో జాతీయ స్థాయి కోచ్ తో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, ఉచిత వసతి, భోజన ఏర్పాట్లతో పాటు క్రీడా పోటీలలో పాల్గొనడానికి తీసుకువెళ్లడం, అవసరమైన క్రీడా పరికరాలు సమకూర్చడం కేంద్రమే చేస్తుందని మాజీ ఒలింపిక్ సంఘ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ తెలిపారు. ఈ ఇద్దరు క్రీడాకారులు తైక్వాండో మాస్టర్లు సుందర్ రాజు, మహబూబ్ భాష, ఉదయ్ కిరణ్ శిక్షణలో తర్ఫీదు పొందారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులకు జ్ఞాపికలను, కోచ్ లకు శాలువతో సత్కరించి అభినందించారు. నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, నంద్యాల జిల్లా పారా ఒలింపిక్ సంఘం కార్యదర్శి ఎంపివి రమణయ్య, వెలుగోడు మాజీ జెడ్పిటిసి చింతమాని లాలిస్వామి, సభ్యులు చంద్ర మోహన్, ఇమ్మడి రామ కృష్ణుడు,

లెక్చరర్ సురేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవంలో రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పాల్గొని అమ్మవారికి మొక్కు

చెల్లించుకున్నారు. గురువారం ఉదయం నందవరం వచ్చిన బిసి ఇందిరా రెడ్డి స్థానిక శ్రీ చెన్నకేశవ ఆలయం వద్ద నుంచి (జ్యోతిని) గండాదీపం తలపై పెట్టుకుని పాదయాత్రగా బయలుదేరి అమ్మ వారి సన్నిధికి వెళ్లి ఆలయంలో మొక్కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆలయ ఈవో, సహాయ కమిషనర్ జి కామేశ్వరమ్మ, మాజీ ఛైర్మన్ పీవీ కుమార్ రెడ్డిలు ఉన్నారు. నూతన తెలుగు ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు ఏలాంటి సమస్యలు లేకుండా పాడిపంటలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు బిసి ఇందిరా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, మల్లారెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.

పంట కాలువ ప్రక్షాళన.. కుంటకు నీటి సరఫరా

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రంలోని ఆనకట్టకు కుంటకు కేసీ కెనాల్ నీటిని మళ్లించేందుకు ముళ్ళపోదలు పిచ్చి మొక్కలతో నిండిన పంటకాలువను ప్రక్షాళన దిశగా పనులు చేపట్టినట్లు

శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని సుమారు 25వేల మందికి పైగా జనాభా నీటి అవసరాలను భూగర్భ జలాలను పెంచే నీటి కుంటకు కేసీ కెనాల్ నీరు మళ్లించే ప్రధాన పంట కాలువలో సుమారు 30 మందికి పైగా కూలీలతో అడ్డంకులను తొలగించే పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల నుండి విరామం ఎరుగకుండా నీటిని మళ్లించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఒకవైపు రైతన్నలకు సైతం నీటి అవసరం ఉన్నందున రాత్రి సమయంలో ఆనకట్టకుంటకు నీరు వెళ్లకుండా దిగువ ప్రాంతానికి తీసుకు వెళ్లడం జరిగిందని త్రాగునీ త్రాగునీటి అవసరాల నిమిత్తం నీటిని మళ్లిస్తున్నందున స్థానిక పోలీసుల సహాయంతో కుంటను నీటిని నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆనకట్ట కుంట నిండుకుండలా నీటితో తొనిగిసలాడితే శిరివెళ్ల వెంకటేశ్వరపురం తదితర గ్రామాల ప్రజలకు భూగర్భ జలాలు ఉత్పత్తి అయి బోరు బావులు పనిచేస్తాయని తెలియజేశారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి పంట కాలువ ద్వారా నీటిని మళ్ళించాలంటే ముళ్ళపదలు పిచ్చి మొక్కలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈఓ అశ్వని కుమార్ ఆయన అన్నారు.

నూతన హోటల్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రంలోని 40వ జాతీయ రహదారి ప్రక్కన గల శిరివెళ్ల మెట్ల వద్ద ఆలమూరు గౌస్ స్టార్ హోటల్ ను జనసేన పార్టీ మండల ఇంచార్జ్ ఇరిగెల ప్రతాప్ రెడ్డి, యువ నాయకులు ఇరిగెల చోప్రానాధ్ రెడ్డి ప్రారంభించారు. ఇరిగెల అనుచరుడు ఆలమూరు గౌస్ పిలుపుమేరకు ఆయన శిరివెళ్ళకు వచ్చి అభిమానుల సమక్షంలో ప్రారంభోత్సవం చేసి ఇరిగెల అభిమానులు జనసేన పార్టీ నాయకులు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకొని పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని ఇరిగెల ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కోటపాడు గ్రామ మాజీ సర్పంచ్ ఓబుళ కొండారెడ్డి, పెసరాయి చాంద్ బాషా, పసుల నరేంద్ర, చాకలి మధు, న్యాయవాది రెడ్డి అమిర్ భాష నవీన్ కుమార్ రెడ్డి జయసింహారెడ్డి, పెద్ద బాలయ్య, తేజ, నాగరాజు శెట్టి, జబీబుల్లా, ఇబ్రహీంఖాన్, ముల్లా అక్బర్ బాష, భవానీ, వంశీ క్రిష్ణ, సుభాష్,రాజ్ కుమార్, గౌండ హుస్సేన్ వలి, చిన్న కంబలూరు రవి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో వర్షం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని ఆయా గ్రామా లలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. ఆకాశం దట్టమైన మేఘావృతం కావ డంతో ఒక్కసారిగా వాతావరణం

చల్లబడ్డది. మండుతున్న ఎండలతో ఉక్కిరి అవుతున్న ప్రజలుకు ఓ మోస్తారు వర్షం కురవడంతో ఉపశమనం లభించింది. మండలంలోని కొలిమిగుండ్ల, బెలుం, నందిపాడు, తిమ్మనాయుని పేట,ఎర్రగుడి, చింతలాయిపల్లి, అబ్దుల్లాపురం, బెలుం సింగవరం, ఇటిక్యాల,కనకద్రిపల్లి తదితర గ్రామాలలో మోస్తరు వర్షం పడింది. ఆయా గ్రామాలలో మిరప రైతులు కురిసిన వర్షంతో ఆందోళన చెందారు. కల్లాలలో ఆరబోసిన ఎండుమిర్చి తడవకుండా పట్టాల కప్పి సంరక్షించుకున్నారు.

చలివేంద్రాలను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-డోన్: ప్రజలు చలివేంద్రాలను ఉపయోగించుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ రాజేష్ అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ చోట్ల వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు తాగునేటి కోసం ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశ్యంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కొట్రికే హరికిషన్, జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు నాగేంద్ర, సుంకయ్య, డీఈ రఘు, ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పంటల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: రైతులు తమ గ్రామాలలోని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి పంటలు కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ డిస్టిక్ మేనేజర్ హరినాథ్ రెడ్డి, మాజీ శ్రీశైలం దేవస్థానం చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ కె.గోవిందరెడ్డి, టిడిపి మండల ప్రెసిడెంట్ సి.ప్రసాద్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ జె.వేణుగోపాల్ లు తెలిపారు. అర్బన్ రైతు సేవ కేంద్రం నందు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఏపీ మార్కుఫెడ్ ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరకు కంది, మినుము, శనగ పంటల కొనుగోలు కేంద్రం

ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస మద్దతు ధర పంటల వారీగా కందులు రూ.7,550 ఒక క్వింటాలుకు, మినుములు రూ.7,400 ఒక క్వింటాలుకు, శనగలు రూ.5,650 ఒక క్వింటాలకు కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవడానికి వీలుగా ఉన్నాయని తెలిపారు. విత్తన కొనుగోలుకు కావాల్సిన నాణ్యత ప్రమాణాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎస్‌పి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పి.మల్లికార్జున్ రెడ్డి, ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి, రాజారెడ్డి, అబ్దుల్లాపురం బాషా, రైతు సంఘం అశ్రఫ్ అలీ, రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు - దోర్నాల 131 కిలో మీటర్ల దూరం 340సీ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసే పనులు జరుగుతున్నాయని, శ్రీశైలం

నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యంలో ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారిని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్సిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340సీ కర్నూలు - దోర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లు నిర్మించాలని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకటరామి రెడ్డి (48) గురువారం ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. గ్రామస్తుల వివరాల మేరకు అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి 15 ఏళ్లుగా అంకిరెడ్డి పల్లెలో ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యానుకు తాడును బిగించి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు రూమ్‌లోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని అప్పటికే అతను మృతి చెందాడు. ఆత్మహత్యలు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇంటి కొలతలను పక్కాగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంయుక్త కార్యక్రమాన్ని సచివాలయం అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని డిఎల్‌డిఓ, ఈఓఆర్‌డి బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం అధికారులు క్షేత్రస్థాయిలో వారి సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ఇంటికొలతలను ఖాళీ స్థలాలు నమోదు చేయాలని అనంతరం యాజమాన్యం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇంటి పట్టాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మనోహర్ రెడ్డి, సుభాష్ ,గురు ప్రసాద్, శీను, సురేష్, మనోహర్, జానకిరామ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేద ప్రజలు ఆపదలో ఉంటే తానున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి

చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం నందు లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఫిరోజ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితుల బంధువులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర - పాములపాడు : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల సమాఖ్య పొదుపు మహిళలకు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏపీఎం ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వరెడ్డి పాల్గొని, మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం విత్తన శుద్ధి ఏ విధంగా చేయాలో ఐసిఆర్‌పి ద్వారా ఒక డెమో చేసి చూపించడం జరిగింది. ఐకెపి ఎపిఎం- ఉమామహేశ్వరి మాట్లాడుతూ యాన్యువల్ క్రెడిట్ లైవ్లీ హుడ్ ఆక్షన్ ప్లాన్ గురించి యానిమేటర్ ద్వారా సంఘ సభ్యులకు జీవనోపాదుల ప్రణాళికలు చేయుటకు 6వ తేదీ నుండి లైవ్ యాప్ ద్వారా చేయించాలని తెలియజేయడం జరిగింది.

మరిన్ని వార్తలు E-PAPERలో

లింక్ డాక్యుమెంట్ పోయినది

డోన్ పట్టణం శ్రీరామ్ నగర్ కు చెందిన చాకలి లక్ష్మి దేవి భర్త హరి కృష్ణ అను ఆమెకు చెందిన శ్రీరామ్ నగర్‌లో ఉన్న ఆస్తి తాలూకా లింక్ డాక్యుమెంట్ నెంబర్ 241/2000 అను డాక్యూమెంట్ డోన్ పట్టణంలో జిరాక్స్ కోసం వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావునా ఎవరికైనా దొరికితే ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పగలరు.

చాకలి లక్ష్మిదేవి
సెల్ నెం: 6300055811

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 04, ఏప్రిల్ 2025

నేడు రామకృష్ణ కర్నూలు రాక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె.రామ కృష్ణ నేడు కర్నూలు రానున్నారని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ అనేక రోజులుగా సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. విద్యుత్ నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో వ్యతిరేకించడం జరుతుందని తెలిపారు. శుక్రవారం నగరంలోని దిన్నెదేవరపాడు రోడ్డులో ఉన్న ఏపీఈఆర్సీ బిల్డింగులో జరుగుతున్న పబ్లిక్ హీరింగ్ సమావేశాన్ని వ్యతిరేకిస్తూ జరిగే నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకించే మేధావులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

కొత్త రైల్వే సర్వీసులు నడపాలి : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి ముంబైకి, కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టీజీ భరత్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ పార్క్‌లో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఓర్వకల్లు మారబోతుందన్నారు. ఈ ప్రాంతానికి దేశంలోని ప్రధాన నగరాలతో రైలు రాకపోకలు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఉరుముల దాటికి ఆరుగురికి గాయాలు

విశాలాంధ్ర - సి.బెళగల్: ఉరుముల దాటికి ఆరుగురు వ్యక్తులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. గురువారం మూడు గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో యనగండ్ల బస్టాండ్‌లో తల దాచుకొన్న పలువురికి ఉరుముల దాటికి ఇండక్షన్ తగిలి క్షణాల్లోనే బస్టాండులో నున్న 40 మందిలో బెళగల్ ఉపాధి ఆపరేటర్ సుధాకర్ కోమాలోకి వెళ్లారు. అక్కడే అనుగొండకు చెందిన ఇద్దరూ పొగాకు వ్యాపారులకు ప్యాంట్ షర్ట్ లు ఖాళీ మంటలు వచ్చాయి.. అలాగే గుండ్రేవులకు చెందిన దస్తగిరికి, యనగండ్లకు చెందిన రాఘవేంద్ర కు మరియు దేవవరం లు స్పృహ లేక పడిపోయారు. ఈ సమాచా రాన్ని బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డికి తెలప డంతో నిమి షాల్లో అక్కడికి చేరుకొని తమ కామాండర్ జీపు లోనే కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి తరలిం చారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉన్న సుధాకర్‌ను ఏమర్జెన్సిలో చేర్పించి, ప్రాణాలు కాపాడినాడని, అందరిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వైద్యులతో ప్రథమ వైద్యం అందించి ప్రాణాలు కాపాడారని ప్రాణాపాయ స్థితి నుండి కోలుకున్నారని ఉరుముల బాధితులు వారి బంధువులు, అక్కడికి చేరుకున్న టీడీపీ నాయకులు పోలకల్ తిమ్మప్ప ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రయాణికుల అవసరాల మేరకు ఏర్పాట్లు చేయండి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాలులో ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఏర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ ను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ ఆవరణంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో పండ్లను ఇచ్చే చెట్లు లేకుండా చూడాలని కోరారు. జిల్లా అధికారులు అందరూ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్‌కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సమావేశానికి ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, డిఎం అండ్ హెచ్ఓ శాంతికల, కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్, ఐబిడిఎస్ పి.మధు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డిడి మైన్స్ రవిచంద్ర, ఎలక్ట్రికల్ డీఈ శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు : ఏపీ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : దేశంలో, రాష్ట్రంలో మహిళలకి రోజురోజుకి రక్షణ కరువు అయిందని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతీలు అన్నారు. గురువారం సీఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రావణి, నాగేంద్రమ్మ, భారతిలు మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళలు నడిరోడ్డుపై స్వేచ్ఛగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని జాతిపిత మహాత్మా గాంధీ నాడు పేర్కొంటే, నేడు అర్ధరాత్రి రోడ్డుపైన నడవడం ఏమిటో కానీ పట్టపగలు ఇంట్లో ఉన్న, బడిలో ఉన్న, గుడిలో ఉన్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల కిందట తెలంగాణా రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా ఉరకొండపేటలో దైవ దర్శనానికి వెళ్లిన ఒక వివాహిత మహిళను ఆరు మంది దుండగులు మద్యం మత్తులో అత్యాచారం చేసి చిత్రహింసలకు గురి చేశారని, అలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేవాలయాల్లోని ఇలాంటి సంఘటనలు జరుగుతా ఉంటే పోలీసులు, నిఘా వ్యవస్థ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. నిందితులను బహిరంగంగా శిక్షించాలన్నారు. విశాఖపట్నంలో ప్రేమోన్మాది నవీన్ అనే దుర్మార్గుడు తన ప్రేమను తిరస్కరించిందని డిగ్రీ చదివే అమ్మాయి పైన విచక్షణారహితంగా దాడి చేయగా కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుందని, కూతురిపై దాడిని ఆపడానికి వచ్చిన అమ్మాయి తల్లి మృత్యువాత పడిందన్నారు. విశాఖపట్నం సంఘటనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి స్పందించి విద్యార్థికి మెరుగైన వైద్యం అందించడమే కాకుండా నిందితుడికి ప్రాథమిక విచారణ పూర్తి అయిన వెంటనే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

// సంక్షిప్త సమాచారం //

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని చెరువులు పేరుకుపోయిన పూడికను ఉపాధి కూలీల ద్వారా ఎత్తివేస్తామని నూతన ఏపీఓఎం తిమ్మారెడ్డి అన్నారు. ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పంచ ప్రాధాన్యత ప్రకారంగా గ్రామాల్లో రైతులకు ఉపయోగపడేంగా ఫారం పండ్లు, పశువుల నీటి తొట్టీలు, ఫీడర్ ఛానల్, ఫీడర్లు, నిర్మిస్తామని అన్నారు. సాగునీటికి ఉపయోగపడే విధంగా పనులు చేపడుతామని అన్నారు ప్రజలకు అందుబాటులో ఉండి ఉపాధి పనులు చేపడుతానని కొత్తగా పనులు ప్రారంభిస్తామని ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర - సి.బెళగల్: రైతుల తొందరపడి ముందస్తుగా పత్తి విత్తనాలను విత్తుకోవద్దని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ వ్యవసాయ పద్ధతుల గురించి మాట్లాడుతూ రైతులు ముందస్తుగా ఎవరు పత్తి పంట విత్తుకోవద్దని తెలిపారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్లో జూలై మాసం నందు సాగు చేసుకోవాలని తెలిపారు.

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం మాజీ ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్ నుంచి కర్నూల్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు త్రివిక్రమ్ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, మహిళా ప్రతినిధి అరుణ, క్రీడల అండ్ కల్చరల్ కార్యదర్శి సుధాకర్ కోశాధికారి గౌతమ్ మాన్య, లైబ్రరీ కార్యదర్శి చంద్రశేఖర్ పదవి బాధ్యతలు చేపట్టారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రం శివారులో వెలసిన శ్రీ హాజీమల్లంగ్ బాబా షరీఫ్ ఉరుసు మహోత్సవం సందర్భంగా తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమేష్, రంగస్వామి గురువారం విలేకరులకు తెలిపారు. ఆసక్తి గల జట్లు ఈనెల 8 లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 6301334335, 8099532748 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విశాలాంధ్ర - నందవరం: మండల నూతన ఎస్ఐగా ఎం.కేశవ బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యతలు స్వీకరించి, మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారాన్ని కృషి చేసి, న్యాయం చేస్తానని తెలిపారు.

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలోని నిర్వహించే రీసర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ రమాదేవి రైతులను కోరారు. గురువారం మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రీసర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే రీసర్వేలో రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే వీఆర్‌ఓకు తెలపాలన్నారు. తమ పొలాలలో ఉన్న సరిహద్దులను చూపి సహకరించాలన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని ఎస్ఎఫ్ క్యాంప్ పాఠశాలలో కిమ్స్ హస్పిటల్స్ వారి సౌజన్యంతో ఈఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్ ఎం వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు సంబంధించిన పరిశుభ్రత ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చెవులలో పుల్లలు, తాళం చెవులు, ఎలాంటివి పెట్టుకోకూడదని, ఇన్ఫెక్షన్ వస్తుందని తెలిపారు. కిమ్స్ మేనేజర్ కేఎం బాష, వారి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పాఠ్యపుస్తకాలు పంపిణీ
విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ కర్నూల్లో ప్రిన్సిపాల్ సుంకన్న ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సరఫరా చేసిన ఉచిత అకాడమిక్ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్‌ను స్టూడెంట్‌కు అందజేయడం జరిగింది.

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్‌కు ఉత్తమ సేవ సంస్థగా, వంకదారు శ్రీనాథ్ గుప్తకు ఉత్తమ సంఘ సేవ కర్తగా, ఉత్తమ సంఘ సేవ కేటగిరిలో బంగారు నంది అవార్డును తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన మెగా హెల్ప్ ఫౌండేషన్ ద్వారా పొందిన సందర్భంగా గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అభినందించారు. అవోపా బృందానికి మరియు మెడికల్ క్యాంప్ల అన్నింటికీ భవిషత్తులో మరిన్ని మెరుగైన, ఉపయోగకరమైన సేవలు ఆవోపా, వామ్ ద్వారా లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అందించాలని సబ్ కలెక్టర్ సూచించారు.

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ మేనేజ్మెంట్ నందు పనిచేస్తున్న ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ ఆధారంగా, అభ్యంతరాలు సరిచేసిన అనంతరం రూపొందించిన జాబితాను కర్నూలు విద్యాశాఖ అధికారిక వెబ్సైట్ https://deokrnl13.blogspot.com నందు ఉపాద్యాయులందరు తమ సీనియార్టీ జాబితాను సరిచూసుకో వాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సామెల్ పాల్ తెలిపారు.

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలో కొద్దిపాటి వర్షం రాత్రి కురిసింది. ఎండ వేడితో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు వర్షం వల్ల ఉపశమనం కలిగింది. వేసవి ఎండలు ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎండ వేడిని తట్టు కోలేక ఏసీలు, కూలర్లు, ఉపయోగిస్తున్నారు. చల్లని పానీయాలను సేవిస్తూ కర్బూజా పండ్లు, కళింగర పండ్లు, తాటి పండ్లను ప్రజలు అధిక సంఖ్యలో కొనుగోలు చేస్తున్నారు. అకాల వర్షం కురవడంతో బస్టాండ్ చిత్తడి చిత్తడిగా మారింది మోస్తారు వర్షం కురవడంతో వాతావరణ చల్లబడింది. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం ఎంతో ఊరట కలిగించింది. వర్షం నీరు రోడ్డుపై నిలవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించాయి. మరి ఇంకాస్త ఎక్కువ వర్షం కురిసి ఉంటే వ్యవసాయ పనులకు ఎంతో అనుకూలంగా ఉండేదని ప్రజలు తెలిపారు. మామిడి చెట్లు పూత దశలో ఉన్నాయని వర్షం వల్ల అధిక దిగబడి వస్తుందని తోటల యజమానులు అన్నారు. అధిక వర్షం కురిస్తే రబిలో వేసిన వరి గింజలు నేలపాలైతాయని ఆయకట్టు రైతులు వాపోయారు. వర్షపాతాన్ని నమోదు చేయాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా నమోదు చేయకుండా వదిలేశారని ప్రజలు ఆవేదన చెందారు. వర్షపాతం నమోదు చేయకుండా ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నించారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామంలో వెలుగు కార్యాలయంలో గురువారం ఏపీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల వార్షిక అప్పులు, జీవనోపాధుల ప్రణాళికలు తయారీపై వీఓఏలు, ఎన్యూమరేటర్లకు మండల స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏపీవో శ్రీనివాసులు మాట్లాడుతూ 2025 - 2026 సంవత్సరానికి గాను స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులు, జీవనోపాధుల ప్రణాళికలను పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ప్రణాళికల తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిక్షణ తరగతుల క్లస్టర్ల వారిగా నాలుగు రోజులపాటు జరుగుతాయని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు ప్రసన్న లా కళాశాలలో భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ తరపున ఐదో తారీఖున జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పేపర్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్. రవికాంత్ ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. రిటైర్డ్ జడ్జిలు ఈ మోడల్ పేపర్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. శనివారం ఈ నెల ఐదో తారీఖున జరిగే మోడల్ పేపర్ జూనియర్ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలి వారు పిలుపునిచ్చారు.

పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ క్లాసులు ప్రారంభం

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులను గురువారం రూరల్ సీఐ పులి శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు టెక్నికల్ కోర్సులలో ఉన్నత చదువులకు వెళ్లేందుకు ఆసక్తి కలిగి సుదూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల పవన్ కళ్యాణ్, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు, ఏబీవీపీ నాయకులు అశోక్, రాబర్ట్, రఘు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయ రిజిస్టర్‌లను మేయిన్‌టేయిన్ చేయడం లేదని నిర్వాహకురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉండే ప్రతిఒక్కరిని వారికి అందించే భోజన వసతి సదుపాయాలను, వైద్య సదుపాయల గురించి అడుగగా అక్కడ ఉండే వారు జడ్జికి అక్కడి సౌకర్యాలు బాగా లేవని తెలిపారు.

ప్రారంభమైన పది పరీక్షల మూల్యాంకనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : పదో తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని సబ్జెక్టుల మూల్యాంకనం గురువారం ఉదయం తాండ్రపాడులోని క్రీడో పాఠశాలలో ప్రారంభమైంది. జిల్లాకు 193747 పేపర్లు వచ్చాయి. గురువారం నాడు సాంఘిక శాస్త్రం ఒకేషనల్ మినహా 11081 పేపర్ల మూల్యాంకనం జరిగింది. మూల్యాంకనం 5.7 శాతం నమోదయింది. మూల్యాంకన కేంద్రంలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రశాంతమైన వాతావరణంలో మూల్యాంకనం ప్రారంభమైంది. మొదటిరోజు చీఫ్ ఎగ్జామినర్లు 89 మంది, 537 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు 145 మంది స్పెషల్ అసిస్టెంట్లు హాజరయ్యారు. పదో తరగతి ఓపెన్ పరీక్షలకు సంబంధించి 16,220 పేపర్లు రాగా గురువారం 1275 పేపర్ల మూల్యాంకనం జరిగింది. వీటికి 15 మంది చీఫ్ ఎగ్జామినర్లను 82 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లను నియమించడం జరిగింది. మూల్యాంకనాన్ని హాజరైన వారికి ఎలాంటి అసౌకర్య లేకుండా విద్యాధికారులు పర్యవేక్షించారు.

గొర్రెల కాపరుల సమస్యలపై వినతి

వీశాలాంధ్ర - కర్నూలు: కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి ఎస్‌పీ సింగ్ బఘేల్ ు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని బఘేల్ కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు సభ్యులు తో కలిసి ఆయనను కలిసిన ఎంపీ, శాలువతో సన్మానించి, భక్త కనకదాసు చిత్ర పటాన్ని అందజేశారు. అనంతరం ఉమ్మడి కర్నూలు జిల్లాలో గొర్రెల కాపరులు ఎదురుకొంటున్న సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

బీజేపీ ముస్లీం వ్యవస్థను చీకటిలోకి నెట్టేస్తోంది

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముస్లీం మైనార్టీలను సమాజాన్ని చీకటిలోకి నెట్టి వేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ విమర్శించారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మైనార్టీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఎన్ఎండీ నూర్ మాట్లాడుతూ వాక్ఫ్ బోర్డు బిల్లులు ప్రవేశపెట్టి భారతదేశంలో ముస్లిం మైనార్టీలకు తీవ్ర స్థాయిలో అన్యాయం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. సాక్షాత్తు దేశ హోమ్ మినిస్టర్ అమిత్ షా ముస్లిం పేద వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్లమెంటులో అబద్ధపు మాటలు చెప్పి ముస్లింలను మభ్య పెట్టే దిశలో పూనుకోవడం దారుణం అన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ కమిటీలో ఒక్క ముస్లిం నాయకులు కూడా లేకపోవడం కను మెరుపుగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన ఆత్మ పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీలు వాక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు ఇవ్వడన్ని ఆంధ్రప్రదేశ్ ముస్లిం గమనించా లన్నారు. ఎన్నికల ముందు ముస్లింలను నమ్మించి, ఓట్లు దండుకుని గద్దెక్కిన తర్వాత ముస్లింలకు అన్యాయం చేయడమే వాళ్ళ కర్తవ్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహబూబ టాకీస్ రఫీక్, తాయన్న, అమన్, నాసీర్ పాల్గొన్నారు.

నేడు జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు: నేడు కర్నూలు నగరంలోని లక్ష్మీనరసింహ కళ్యాణ మండలంలో జరుగు జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు కోరారు. గురువారం కర్నూలు, కల్లూరు మండలంలో సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 15, 16,17 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం నగరంలో జరిగే ఆల్ ఇండియా జాతీయ రైతు మహాసభలను జయప్రదం చేయాలన్నారు. రైతు సదస్సును జయప్రదం చేయాలని కల్లూరు, కర్నూలు మండల గ్రామాలలో చిన్నటేకూరు, పెద్దటేకూరు, పెద్ద కొట్టాల, మార్కాపురం, సల్కాపురం, బొల్లవరం, లక్ష్మీపురంలో ఆటో మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, దొడ్డిపాడు మమ్మద్ సాహెబ్, పెద్ద పేకూరు పుల్లన్న, చిన్నటేకూరు మద్దిలేటి, లక్ష్మీపురం రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల సంజీవనిలో సవరణలు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: బాల సంజీవనిలో సవరణలు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాల్లు కాంతమ్మ, ఈరమ్మ, సీఐటీయూ అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు పద్మజ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం అంగన్వాడి కార్యాలయంలో సిడిపిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల ఒకటి నుండి అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి బాల సంజీవని కొత్త వర్షన్ 2.0 తీసుకువచ్చి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫోటోలు ప్రీ స్కూల్ చిన్నారుల ఫోటోలతో పాటు 15 మ్యాడూల్స్‌లో పనిచేసే విధానాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ విధానం వలన అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచి, నెల, నెలా వేతనాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, సిఐటియు మండల కార్యదర్శి గోపాల్, అంగన్వాడీలు తిరుపతమ్మ, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

వక్స్ బిల్లు రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంపై దాడిగా అభివర్ణన

విశాలాంధ్ర - కర్నూలు: వక్స్ బిల్లులను రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంపై దాడిగా అభివర్ణిస్తున్నామని మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నీరు కార్చే ప్రయత్నమని, మైనార్టీలను అప్రతిష్టపాలు చేయడం. సమాజాన్ని విభజించడం. ముస్లిం హక్కులను హరించడం. వక్స్ కు ఒక ముస్లిం ఆస్తిని విరాళం ఇవ్వాలంటే కనీసం ఐదేళ్లు ముస్లిం మతాన్ని ఆచరించినట్లు ధృవీకరించాలి అనడం అత్యంత దారుణం. మత సామరస్యాన్ని దెబ్బతీసి ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందేలా చేయడమే బిల్లు లక్షమని తెలుస్తుందనీ. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 1425 ని ఉల్లంఘిస్తుందని తెలుస్తుంది. బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ మా కాంగ్రెస్ నాయకుల పట్ల మా జాతీయ అధ్యక్షులైన మల్లికార్జున్ కర్గేని వక్ఫ్ బోర్డ్ భూముల విషయంలో అసత్యమైన ఆరోపణలు చేశారు. దానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి సారిగా 1954 లో ఈ వక్ఫ్ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం తెచ్చింది. ఆ తరువాత పలుమార్లు ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించింది. ఇందులో భాగంగా 1995లో ఈ వక్ఫ్ చట్టాన్ని తొలిసారిగా సవరించిన సర్కార్ మారింది మరిన్ని అధికారాలను కట్టబెట్టింది. 2013 లో కాంగ్రెస్ హయాంలో యుపిఏ 2 ప్రభుత్వం మరోసారి సవరించింది. ప్రస్తుతం దేశంలో 30 వరకు వక్ఫ్ సంస్థలు ఉన్నాయి. చట్టంలో ఏముంది ఇండియన్ ఆర్మీ, ఇండియన్ రైల్వే తర్వాత మన దేశంలో అతి ఎక్కువగా భూములు వక్స్ బోర్డ్ కు ఉన్నాయని కేంద్రం చెప్పింది ఇది 2009లో ఎక్కువయ్యాని (ఆస్తులు) ముసాయిద బిల్లులో కేంద్రం పేర్కొంది. వక్ఫ్ నుండి వచ్చే ఆదాయం సాధారణంగా విద్యాసంస్థలు స్మశాన వాటికలు మసీదులు ఆశ్రయ గృహాలకు నిధులు సమకూరుస్తుంది. సమాజానికి సేవ చేసే దాన్ని ఉపయోగించ బద్దాయనీ ఖాజా హుస్సేన్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎస్‌సీ బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శులు రియాజ్ అహ్మద్, సయ్యద్ నవీద్, మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఈ లాజరస్, మాజీ డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై, ఐఎన్‌టీయూసీ ఆర్.ప్రతాప్, మైనార్టీ సెల్ నాయకులు వసీం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 04, ఏప్రిల్ 2025

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణం లోని స్థానిక ఐకెపి భవన్ నందు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు మరియు పురుగుల మందులు వినియోగిస్తు న్నారని తద్వారా ఆహార ధాన్యాలు కూరగాయలు మరియు భూమి విషపూరితం అవుతుందని మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించిందని తద్వారా గ్రామాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని రైతులను ఏఓ కోరారు. వెలుగోడు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలను తీసుకోవడం వలన ఆరోగ్యం పెంపొందించి నేల కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయగా వాటికి డిమాండ్ ఎక్కువగా ఉన్నదని వారు తెలిపారు. వెలుగోడు ఏపీఎం సుగుణ పాల్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని, గ్రామస్థాయిలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక తయారు చేయడానికి గ్రామసభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ఈశ్వరమ్మ, గోవిందయ్య అను రైతులు ప్రకృతి వ్యవసాయంలో పొందిన అధిక దిగుబడులు గురించి తెలిపారు. వారికి మండల స్థాయి అధికారులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మహబూబ్ బాష, నాగేంద్ర, రైతు సేవ కేంద్రం సిబ్బంది అర్పుత్, అప్సర్, స్వర్ణ, కెవికె శాస్త్రవేత్త భార్గవ్, మహిళా సమైక్య అధ్యక్షులు శాంతా కుమారి, నాగరత్నమ్మ, వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

ఉరుముల దాటికి ఆరుగురికి గాయాలు

విశాలాంధ్ర - సి.బెళగల్: ఉరుముల దాటికి ఆరుగురు వ్యక్తులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. గురువారం మూడు గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో యనగండ్ల బస్టాండ్‌లో తల దాచుకొన్న పలువురికి ఉరుముల దాటికి ఇండక్షన్ తగిలి క్షణాల్లోనే బస్టాండులో నున్న 40 మందిలో బెళగల్ ఉపాధి ఆపరేటర్ సుధాకర్ కోమాలోకి వెళ్లారు. అక్కడే అనుగొండకు చెందిన ఇద్దరూ పొగాకు వ్యాపారులకు ప్యాంట్ షర్ట్ లు ఖాళీ మంటలు వచ్చాయి.. అలాగే గుండ్రేవులకు చెందిన దస్తగిరికి, యనగండ్లకు చెందిన రాఘవేంద్ర కు మరియు దేవవరం లు స్పృహ లేక పడిపోయారు. ఈ సమాచా రాన్ని బెళగల్ ఎస్సై తిమ్మా రెడ్డికి తెలప డంతో నిమి షాల్లో అక్కడికి చేరుకొని తమ కామాం దర్ జీపు లోనే కర్నూల్ ప్రభు త్వాసు పత్రికి తరలిం చారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉన్న సుధాకర్‌ను ఏమర్జెన్సీలో చేర్పించి, ప్రాణాలు కాపాడినాడని, అందరిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వైద్యులతో ప్రథమ వైద్యం అందించి ప్రాణాలు కాపాడారని ప్రాణాపాయ స్థితి నుండి కోలుకున్నారని ఉరుముల బాధితులు వారి బంధువులు, అక్కడికి చేరుకున్న టీడీపీ నాయకులు పోలకల్ తిమ్మప్ప ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్‌తో ప్రజలకు ఎంతో లబ్ది

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని వెలుగోడు గ్రామంలో ఇందిరానగర్, అబ్బి రాజు కుంటలో జరుగుతున్న ఆధార్ సెంటర్‌లను ఎంపీడీవో అడ్మిషన్ ఆఫీసర్ గురువారం తనిఖీ చేయడం జరిగినది. చిన్న పిల్లలు, పెద్దలు ఆధార్ చేసుకోమని చెప్పడం జరిగినది.

తప్పుల సవరణకు సహకరించండి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: ఓటర్ లిస్టు జాబితాలో తప్పుల సవరణకు సహకరిం చాలని తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను గుర్తించి బీఎల్వోలకు తెలిపి, వాటి సవరణకు సహకరించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకుడు గడ్డం రామకృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకుడు గడ్డం అమర్నాథ్ రెడ్డి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయండి

విశాలాంధ్ర - శిరివెళ్ల: జిల్లాలోని ప్రతి వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వైవీ మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంపై వ్యవసాయ, ఉద్యానవన తదితర అధికారులు సిబ్బందితో జిల్లా వ్యవసాయ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు వారి వివరాలను రిజిస్ట్రేషన్ చేపించుకొని రిజిస్ట్రేషన్ ఐడిని తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.రామ్మోహన్ రెడ్డి, శిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మండల రైతు సేవా కేంద్ర ఇంచార్జీలు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఏపీవో రేష్మ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జూపాడు బంగ్లా మండలం ఏపీవోగా రేష్మ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న గౌరీ భాయ్ రుద్రవరం మండలానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో బనగానపల్లె మండల ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న రేష్మని ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో ఆమె జూపాడు బంగ్లా ఏపీవోగా బాధ్యత స్వీకరించారు.

బీజేపీ ముస్లీం వ్యవస్థను చీకటిలోకి నెట్టేస్తోంది

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముస్లీం మైనార్టీలను సమాజాన్ని చీకటిలోకి నెట్టి వేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ విమర్శించారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మైనార్టీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఎన్ఎండీ నూర్ మాట్లాడుతూ వాక్ఫ్ బోర్డు బిల్లులు ప్రవేశపెట్టి భారతదేశంలో ముస్లిం మైనార్టీలకు తీవ్ర స్థాయిలో అన్యాయం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. సాక్షాత్తు దేశ హెూమ్ మినిస్టర్ అమిత్ షా ముస్లిం పేద వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్లమెంటులో అబద్ధపు మాటలు చెప్పి ముస్లింలను మభ్య పెట్టే దిశలో పూనుకోవడం దారుణం అన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ కమిటీలో ఒక్క ముస్లిం నాయకులు కూడా లేకపోవడం కను మెరుపుగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన ఆత్మ పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీలు వాక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు ఇవ్వడన్ని ఆంధ్రప్రదేశ్ ముస్లిం గమనించా లన్నారు. ఎన్నికల ముందు ముస్లింలను నమ్మించి, ఓట్లు దండుకుని గద్దెక్కిన తర్వాత ముస్లింలకు అన్యాయం చేయడమే వాళ్ళ కర్తవ్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహబూబ టాకీస్ రఫీక్, తాయన్న, అమన్, నాసీర్ పాల్గొన్నారు.

నేడు జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు: నేడు కర్నూలు నగరంలోని లక్ష్మీనరసింహ కళ్యాణ మండలంలో జరుగు జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డిశ్రీనివాసరావు కోరారు. గురువారం కర్నూలు, కల్లూరు మండలంలో సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 15, 16,17 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం నగరంలో జరిగే ఆల్ ఇండియా జాతీయ రైతు మహాసభ లను జయప్రదం చేయాలన్నారు. రైతు సదస్సును జయప్రదం చేయాలని కల్లూరు, కర్నూలు మండల గ్రామాలలో చిన్నటేకూరు, పెద్దటేకూరు, పెద్ద కొట్టాల, మార్కాపురం, సల్కాపురం, బొల్లవరం, లక్ష్మీపురంలో ఆటో మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, దొడ్డిపాడు మమ్మద్ సాహెబ్, పెద్ద పేకూరు పుల్లన్న, చిన్నటేకూరు మద్దిలేటి, లక్ష్మీపురం రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల సంజీవనిలో సవరణలు చేయాలి

విశాలాంధ్ర- పత్తికొండ: బాల సంజీవనిలో సవరణలు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాల్లు కాంతమ్మ, ఈరమ్మ, సీఐటీయూ అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు పద్మజ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం అంగన్వాడి కార్యాలయంలో సిడిపిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల ఒకటి నుండి అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి బాల సంజీవని కొత్త వర్షన్ 2.0 తీసుకువచ్చి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫోటోలు ప్రీ స్కూల్ చిన్నారుల ఫోటోలతో పాటు 15 మ్యాడుల్స్‌లో పనిచేసే విధానాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ విధానం వలన అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచి, నెల, నెలా వేతనాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, సిఐటియు మండల కార్యదర్శి గోపాల్, అంగన్వాడీలు తిరుపతమ్మ, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ఘనంగా కలశ స్థాపన

విశాలాంధ్ర-అవుకు: అవుకు పట్టణంలోని కొండమీది వీధిలో వెలసిన సీతారాముల వారి ఆలయంలో శిఖర కలశ స్థాపన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయంపై రూ.19 లక్షల వ్యయంతో నూతనంగా గోపురాన్ని నిర్మించామని అన్నారు. శిఖర కలశ స్థాపన కార్యక్రమంలో భాగంగా ఉదయము ఆలయంలో వేద పండితులు శ్రీధర్ శర్మ, శశి కళాధర్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, జలాధివాసం, స్వామివారికి పంచామృతాభిషేకాలను నిర్వహించారు, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్ రెడ్డి, వైసిపి ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మిద్దె ప్రసాద్, వేటూరి రమణ, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, శ్రీనివాసులు, సూరి, రామచంద్రుడు, బుగ్గ శ్రీనివాసులు, గోపాలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు - దోర్నాల 131 కిలో మీటర్ల దూరం 340సీ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసే పనులు జరుగుతున్నాయని, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యంలో ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారిని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్సిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340సీ కర్నూలు - దోర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లు నిర్మించాలని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకటరామి రెడ్డి (48) గురువారం ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. గ్రామస్తుల వివరాల మేరకు అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి 15 ఏళ్లుగా అంకిరెడ్డి పల్లెలో ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యానుకు తాడును బిగించి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు రూమ్‌లోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని అప్పటికే అతను మృతి చెందాడు. ఆత్మహత్యలు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇంటి కొలతలను పక్కాగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంయుక్త కార్యక్రమాన్ని సచివాలయం అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని డిఎల్‌డిఓ, ఈఓఆర్‌డి బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం అధికారులు క్షేత్రస్థాయిలో వారి సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ఇంటికొలతలను ఖాళీ స్థలాలు నమోదు చేయాలని అనంతరం యాజమాన్యం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇంటి పట్టాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మనోహర్ రెడ్డి, సుభాష్ ,గురు ప్రసాద్, శీను, సురేష్, మనోహర్, జానకిరామ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేద ప్రజలు ఆపదలో ఉంటే తానున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం నందు లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఫిరోజ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితుల బంధువులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లు రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంపై దాడిగా అభివర్ణన

విశాలాంధ్ర - కర్నూలు: వక్ఫ్ బిల్లులను రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంపై దాడిగా అభివర్ణిస్తున్నామని మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నీరు కార్చే ప్రయత్నమని, మైనార్టీలను అప్రతిష్టపాలు చేయడం. సమాజాన్ని విభజించడం. ముస్లిం హక్కులను హరించడం. వక్ఫ్ కు ఒక ముస్లిం ఆస్తిని విరాళం ఇవ్వాలంటే కనీసం ఐదేళ్లు ముస్లిం మతాన్ని ఆచరించినట్లు ధృవీకరించాలి అనడం అత్యంత దారుణం. మత సామరస్యాన్ని దెబ్బతీసి ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందేలా చేయడమే బిల్లు లక్ష్యమని తెలుస్తుందనీ. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 1425 ని ఉల్లంఘిస్తుందని తెలుస్తుంది. బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ మా కాంగ్రెస్ నాయకుల పట్ల మా జాతీయ అధ్యక్షులైన మల్లికార్జున్ కర్గేని వక్ఫ్ బోర్డ్ భూముల విషయంలో అసత్యమైన ఆరోపణలు చేశారు. దానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి సారిగా 1954 లో ఈ వక్ఫ్ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం తెచ్చింది. ఆ తరువాత పలుమార్లు ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించింది. ఇందులో భాగంగా 1995లో ఈ వక్ఫ్ చట్టాన్ని తొలిసారిగా సవరించిన సర్కార్ మారింది మరిన్ని అధికారాలను కట్టబెట్టింది. 2013 లో కాంగ్రెస్ హయాంలో యుపిఏ 2 ప్రభుత్వం మరోసారి సవరించింది. ప్రస్తుతం దేశంలో 30 వరకు వక్ఫ్ సంస్థలు ఉన్నాయి. చట్టంలో ఏముంది ఇండియన్ ఆర్మీ, ఇండియన్ రైల్వే తర్వాత మన దేశంలో అతి ఎక్కువగా భూములు వక్ఫ్ బోర్డ్ కు ఉన్నాయని కేంద్రం చెప్పింది ఇది 2009లో ఎక్కురయ్యాని (ఆస్తులు) ముసాయిద బిల్లులో కేంద్రం పేర్కొంది. వక్ఫ్ నుండి వచ్చే ఆదాయం సాధారణంగా విద్యాసంస్థలు స్మశాన వాటికలు మసీదులు ఆశ్రయ గృహాలకు నిధులు సమకూరుస్తుంది. సమాజానికి సేవ చేసే దాన్ని ఉపయోగించ బద్ధాయనీ ఖాజా హుస్సేన్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్‌సీ బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శులు రియాజ్ అహ్మద్, సయ్యద్ నవీద్, మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఈ లాజరస్, మాజీ డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై, ఐఎన్‌టీయూసీ ఆర్.ప్రతాప్, మైనార్టీ సెల్ నాయకులు వసీం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాల ద్వారా పండించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందుల విధానానికి స్వస్తి పలికి ప్రకృతి వ్యవసాయ విధానాల ద్వారా పంటలను పండించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ అన్నారు. మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. వ్యవసాయ, అనుబంధ శాఖలు వెలుగు శాఖల అధికారులతో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయిలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, వెలుగు శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి సమన్వయంగా గ్రామస్థాయిలో రైతుల పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్ర రెడ్డి, వెలుగు ఏపిఎం విజయ గోపాల్, ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పౌరుషానికి ప్రతీక బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - బనగానపల్లె: పౌరుషానికి ప్రతీక బండలాగుడు పోటీలను బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి రాయభారాది , జ్యోతి, రథ, వసంతోత్సవ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం టిడిపి నాయకులు, చౌడేశ్వరి దేవి ఆలయ మాజీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వృషభ రాజముల ప్రదర్శన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను బిసి రాజారెడ్డి ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న పివి కుమార్ రెడ్డిని అభినందించారు. ఎక్కడా లేని విధంగా రూ.3.50 లక్షలు ఖర్చుచేసి కబడ్డీ పోటీల కోసం ప్రత్యేకంగా మ్యాట్ తయారు చేయించడం అభినందించ దగ్గ విషయం అన్నారు. గ్రామీణ క్రీడలను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు పీవీ నాగార్జునరెడ్డి, పీవీ శుభంకర్రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సుగుణమ్మ ఆశయాలను సాధిస్తాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కన్వీనర్ పి.సుశీలమ్మ, ఏఐటియుసి నాయకులు బాల వెంకటేశ్వర్లు వుల్లయ్య అమీర్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ సుగుణమ్మ అంగనవాడి వర్కర్ల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని కొనియాడారు. జిల్లా విభజన అనంతరం జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అంగనవాడి వర్కర్స్ జిల్లా ప్రధాన కార్య దర్శిగా సుగుణమ్మ మహిళల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వ పోలీస్ అధికారులతో మమేకమై మహిళలకు అండగా నిలిచే నాయకురాలు కామ్రేడ్స్ సుగుణమ్మ అని, ఆమె ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మరణించడం జరిగిందని, ఆమె ఆశయాలు కొనసాగించేందుకు నేటితరం మహిళలు యువత ముందుకు కదలాలని వారు పిలుపునిచ్చారు.